ప్రజాశక్తి

శనివారం 24 ఫిబ్రవరి 2024   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

స్థానికులతో మాట్లాడుతున్న ఎంహెచ్‌వో డాక్టర్ కె.హెచ్ నిర్మల

డయేరియా లక్షణాలతో మహిళ మృతి

పరిస్థితిని సమీక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్, ప్రజారోగ్య విభాగం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో డయేరియా లక్షణాలతో మహిళ మృతి చెందారు. స్థానిక గురవయ్య కాలనీకి చెందిన బండి లక్ష్మి(60) వాంతులు, విరోచనాలతో బాధపడుతూ గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకుని ఆ ప్రాంతంలో పర్యటించిన జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.100 కోట్లతో ఏర్పాటు చేసిన రక్షితనీటి పథకం నిర్వహణాలోపం కారణంగా నీరు కలుషితమై డయేరియా సోకిందని, మహిళ చనిపోవటమే కాకుండా మరి కొంతమంది అదేలక్షణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. తక్షణమే వైద్యశిబిరం ఏర్పాటు చేసి, ఇంటింటి సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయితే రెండు రోజుల క్రితం తెనాలికి రక్షితనీటిని తరలించే మెయిన్ పైప్‌లైన్ పగిలిపోవటం, దాదాపు 20 రోజుల క్రితం ఐతానగర్‌లో జెసిబి సాయంతో తవ్వి పైప్‌లైన్ ▶ 2లో

గుంటూరు లో నిరసన తెలుపుతున్న రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు

నరసరావుపేటలో నిరసన తెలుపుతున్న రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు

అన్నదాతలపై కేంద్రం కిరాతకం

ఢిల్లీలో రైతు ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వ దాడికి రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఖండన - రైతు మృతిపై ఆగ్రహం

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లా

ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన హర్యానాకు చెందిన యువరైతు శుభకరణ సింగ్‌కు రూ.కోటి పరిహారం ఇవ్వాలని, దెబ్బతిన్న వందలాది ట్రాక్టర్లకు మరమ్మతు ఖర్చులు ఇవ్వాలని, రైతుల డిమాండ్ల వెంటనే నెరవేర్చాలని రైతు, కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు గుంటూరులోని శంకర్‌విలాస్ సెంటర్లో, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని స్టేషన్ రోడ్డు ధర్నా చౌక్‌లో శుక్రవారం రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ హర్యానాలో శాంతియుతంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న రైతులపై ప్రభుత్వం విచక్షణా రహితంగా కాల్పులు జరిపించి, ఒక రైతు ప్రాణాలు తీసిందని, మరో నలుగురు రైతులకు సీరియస్‌గా ఉందన్నారు. స్వయంగా దేశ ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగినందుకు అన్నదాతలను కిరాతకంగా హత్య చేస్తున్న ప్రధాని దేశానికి అవసరమా అని ప్రశ్నించారు. దీనికి బాధ్యులైన హోంమంత్రి అమిత్ షా, హర్యానా సీఎం కట్టర్ ,హెూం మంత్రి అనిల్ పై ఐపిసి సెక్షన్ 302 కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాల్పుల ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో విచారణ జరిపించాలని, కాల్పులు జరిపిన పోలీసులనూ శిక్షించాలని కోరారు. రైతు ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ నిరంకుశ వైఖరిని దేశ ప్రజలంతా ఖండించాలన్నారు. రైతు ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయటానికి కేంద్రం కుట్రలు చేస్తోందని ▶ 2లో

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

కలుషిత నీటి నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలి

జిఎంసి ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

కలుషిత తాగునీటి సరఫరా పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ మూడు వారాలుగా జిఎంసి ద్వారా సరఫరా అవుతున్న కలుషిత నీరు తాగి వందల మంది వాంతులు, విరోచనాలు, డయేరియాతో ఆసుపత్రుల పాలయ్యారని, ముగ్గురు చనిపోయారని అన్నారు. 2018లో కూడా ఇంతకంటే పెద్ద స్థాయిలో కలుషిత నీటి సరఫరా కారణంగా వేల మంది డయేరియా బారిన పడ్డారని, 24 మంది చనిపోయారన్నారు. ఇవే కాకుండా అడపా దడపా అక్కడక్కడా డయేరియా సమస్య వస్తూనే ఉందన్నారు. పాతకాలం నాటి పైపు లైన్ల వల్ల, మురుగు కాల్వల్లో తాగునీటి పైపులైను ఉండటం వల్ల లీకులు ఏర్పడినప్పుడు త్రాగునీరు కలుషితం అవుతుందన్నారు. సమస్య వచ్చిన ప్రాంతాల్లో తాత్కాలికంగా నివారణ చర్యలు చేపట్టటంతో నగరంలో అన్ని ప్రాంతాల్లో శాశ్వతమైన నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు నగరంలో పెరిగిపోతున్న స్ట్రీట్‌ఫుడ్ నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి నగర ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిఎంసి ఎస్‌ఇ సుందరరామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ చిష్టీ, నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, నాయకులు ఎల్.అరుణ, కార్తీక్, ఖాసింవలి, ఆది నికల్సన్, ఖాసిం షహీద్, జి.వెంకట్రావు, సాంబశివరావు, టి.రాధ పాల్గొన్నారు.

పెరుగుతున్న ఫ్లెక్సీ యుద్ధాలు

ఎన్నికల ముందే శాంతి భద్రతల సమస్య - అనుమతి లేకుండా ఇబ్బడిముబ్బడిగా ఏర్పాటు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల షెడ్యూలుకు ముందే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య ఫ్లెక్సీల ఏర్పాటుపై ప్రచ్ఛన్నయుద్ధం మొదలైంది. ఫ్లెక్సీల వల్ల నిత్యం జిల్లాలోని ఏదో ఒక ప్రాంతంలో శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఒకపార్టీకి చెందిన ఫ్లెక్సీలు మరొక పార్టీ వారు తొలగించారని వివాదాలు తలెత్తుతున్నాయి. ప్రధానంగా టిడిపి, వైసిపి ఫ్లెక్సీల మధ్య తరచూ వివాదాలు వస్తున్నాయి. మరోవైపు రాజకీయ పార్టీల మద్దతు దారులు పలువురు సిని నటుల ఫ్లెక్సీల ఏర్పాటులో కూడా ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఫ్లెక్సీల ఏర్పాటుపై నియంత్రణ కొరవడింది.

గుంటూరు బస్టాండ్ వద్ద పోలీసులతో టిడిపి నాయకులు వాగ్వావాదం

ఎన్నికల నేపథ్యంలో ఇబ్బడి ముబ్బడిగా వైసిపి, టిడిపి ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. రాజకీయంగా ఎటువంటి పరిచయం లేని వారు ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల ద్వారానే ప్రజల్లోకి వస్తున్నారు. ప్రధానంగా ఎన్‌ఆర్‌ఐలు, కోట్లకు పడగలెత్తి ఎన్నికల్లో పోటీకి సిద్ధం అవుతున్నవారంతా తమ పరిచయాన్ని ఫ్లెక్సీ ద్వారానే కొనసాగిస్తున్నారు. గతంలో ఎన్నికల ప్రవర్తనా నియామవళి వెలువడటానికి ముందే వీటిపై నియంత్రణ ఉండేది. ఇప్పుడు ఈ పరిస్థితి లేదు. రోడ్డుపై ట్రాఫిక్‌కు ▶ 2లో

శిశువులను అపహరిస్తే గుర్తించే అలారం

- జిజిహెచ్‌లో రేడియో ఫ్రీక్వెన్సీతో ట్యాగ్‌లు
- కాన్పుల వార్డు వద్ద ఆర్‌ఎఫ్ఐడి కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో శిశువుల అపహరణను అరికట్టేందుకు ప్రణాళికను రూపొందించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. కాన్పుల వార్డు వద్ద రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. గత కొంతకాలంగా కాన్పుల వార్డు, ప్రసూతి వార్డులలో శిశు ▶ 2లో

రేపు గ్రూప్-2 పరీక్ష

- గుంటూరు జిల్లాలో హాజరు కానున్న 28,209 మంది అభ్యర్థులు, పల్నాడు జిల్లాలో 9778 మంది
- ఉదయం 10.15 గంటల వరకే అనుమతి

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈనెల ఆదివారం నిర్వహించే గ్రూప్-2 పరీక్షలకు జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 25వ తేదిన జరిగే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్ఓ పెద్ది రోజా, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్షన్ అధికారులు అమ్మాజీ, కె.సురేష్‌తో కలిసి చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, అబ్జర్వర్లతో సమీక్షించారు. సర్వీస్ కమిషన్ సెక్షన్ అధికారి అమ్మాజీ పరీక్షకు 56 కేంద్రాల్లో 28,209 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. వికలాంగ అభ్యర్థుల కోసం పరీక్షా కేంద్రంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో సీటింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష హాళ్ళలో సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 9.30 నుండి పది గంటల వరకు చేరుకోవలసి ఉంటుందన్నారు. గ్రేస్ పీరియడ్‌తో పాటు కలిపి 15 నిమిషాలు ఉంటుందని, కావున ఉదయం 10.15 గంటల వరకు వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరీక్ష హాళ్లకు అనుమతించాల్సి ఉంటుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై ▶ 2లో

ఆత్మహత్యాయత్నం చేసిన బాలికకు ఐద్వా పరామర్శ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వాలంటీర్ వేధింపులు తాళలేక నరసరావుపేట మండలం పాలపాడుకు చెందిన విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దిశ చట్టాన్ని తీసుకువచ్చి మహిళల రక్షణ కల్పిస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేయడమే తప్ప క్షేత్రస్థాయిలో మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై దాడులు ఆకత్యాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులలో నిందితులకు కఠిన శిక్షలు పడకపోవడం వలన నిందితులు మరింత రెచ్చిపోతున్నారని, బాలికపై వేధింపులకు పాల్పడిన వాలంటీర్‌పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నాగమ్మ భాయ్, ఫాతిమా, ప్రజారాజ్యమండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, సిపిఎం నాయకులు కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఒత్తిడితేనే నామమాత్రపు సెక్షన్లు : టిడిపి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

బాలికను తీవ్రంగా వేధించి ఆత్మహత్యాయత్నానికి కారణమైన గ్రామ వాలంటీర్ పిట్టు శ్రీకాంత్‌రెడ్డిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయకపోవటం అమానుషమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒత్తిడి వల్లే నిందితునిపై ఏడేళ్ల శిక్షపడే నామమాత్రపు సెక్షన్ల (506, 509, 354 ఎ, డి - ఐపీసీ) కింద కేసు నమోదు చేశారని ఆరోపించారు.

లేగ దూడల అందాల పోటీలు..

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలోని మునుమాకలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు, పశు వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నరసరావుపేట పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామారావు, నకరికల్లు ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. పోటీలకు వచ్చిన 28 మేలు జాతి దూడలను పరిశీలించి మూడింటికి బహుమతులు ప్రకటించారు. పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు వివరించారు. సర్పంచ్ సయ్యద్ జాన్‌సైదా, డాక్టర్ డి.వంశీప్రసాద్, వీరబ్రహ్మం డాక్టర్ వి.శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ సత్యనారాయణరెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శ్రీరామ్ పాల్గొన్నారు.

వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ఆహ్లాదకర వాతావరణంలో నెలకొల్పేందుకు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని 29, 30 వార్డుల్లో పారిశుధ్య పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. వార్డు ప్రజలకు వద్దకు వెళ్లి అభిప్రాయాలు, సమస్యలు అడిగారు. పారిశుధ్య పనులు సమర్థవంతంగా జరిగేలా వార్డు ఇన్‌ఛార్జులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు పాల్గొన్నారు.

వారికి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రానున్న సార్వత్రిక ఎన్నికల విధుల నుండి హృద్రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భిణుల, వికలాంగులైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ నాయకులు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు. పి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ నరసరావుపేట పరిసర ప్రాంతాలకు 16 శాతం ఇంటి అద్దె భత్యం ఇస్తూ గతంలో విడుదల చేసిన గెజిట్‌లో పొందుపరచని గోనేపూడి, పమిడిపాడు గ్రామాలను కూడా చేర్చాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు స్వయంగా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మినహాయింపు ఇస్తామని చెప్పారు. సప్లిమెంటరీ గెజిట్ -2 గ్రామాలు చేర్చి 16 శాతం హెచ్‌ఆర్ ఆ గ్రామాల్లోని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎం.మోహనరావు, వెంకటేశ్వరరావు, కె.రవిచంద్రశేఖర్, షేక్ జమాల్, వై.శ్రీనివాసరావు, సాయి, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఐటిఐ, పాలిటెక్నిక్ చేస్తే అగ్నిపథ్‌లో ప్రత్యేక అవకాశం

ప్రజాశక్తి - వినుకొండ : అగ్నిపథ్ స్కీంపై పట్టణంలోని శ్రీ బాలాజీ ఐటిఐ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐటిఐ పూర్తి చేసిన వారు ఆర్మీ -నేవీ - ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం పొందడానికి ఉన్న అవకాశాలను గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ బోర్డ్ సుబేదార్ మేజర్ అసిస్టెంట్ రిక్రూట్మెంట్ ఆఫీసర్ రవీంద్రసింగ్ ఖేతి వివరించారు. ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో అగ్నిపథ్‌లో భాగంగా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో అగ్నివీర్ ఉద్యోగ నియమాకాలకు రాత పరీక్షలో 30 శాతం బోనస్ మార్కులు ఉంటాయన్నారు. ప్రతి ఏడాది అగ్నివీర్ ఉద్యోగ నియమాకాలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కర్రి వెంకట్, పిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వరరావు, మాజీ ఆర్మీ అధికారి శివప్రసాద్, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ సెక్రటరీ సంక్రాంతి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీలో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్‌వెల్‌డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులు పై చదువులు చదివేందుకు ఏ కోర్సులు బాగుంటాయి అనేది తెలుసుకొని చదవాలన్నారు. జీవితంలో మంచి ఉద్యోగాలతో స్థిరపడేందుకు ఎటువంటి చదువులు ఉపయోగకరంగా ఉంటాయో పెద్దల సలహాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

అన్నదాతలపై కేంద్రం కిరాతకం

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. డిమాండ్లు నెరవేర్చే వరకూ రైతు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించి గౌరవించామని చెబుతున్న ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు ఎందుకు చేయదని ప్రశ్నించారు. గుంటూరులో జరిగిన కార్యక్రమానికి ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్ అధ్యక్షత వహించగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాశం రామారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజి, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఎఐటియుసి జిల్లా నాయకులు హనుమంతరావు, ఐఎఫ్‌టియు నాయకులు ఎం.కృష్ణ, టిఎన్‌టియుసి నాయకులు శేషగిరిరావు, రైతుకూలీ సంఘం నాయకులు డి.భాస్కరరావు, ఎఐఎఫ్‌టియు నాయకులు కె.కోటయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నరసరావుపేటలో నిరసనకు ఎఐటియుసి నాయకులు వి.వెంకట్ అధ్యక్షత వహించగా సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, ఎటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాంబాబు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.గోపాలరావు మాట్లాడారు. కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు, సిఐటియు నరసరావుపేట మండల అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు యు.రంగయ్య, ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.సుబ్బారావు, నాయకులు అంజిరెడ్డి, పున్నయ్య, ఏసోబు, పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు, రామకృష్ణ, గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు కోటనాయక్, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కార్యదర్శి కె.ఏడుకొండలు పాల్గొన్నారు.

రేపు గ్రూప్-2 పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీచేసిన సూచనలను పాటించి ఎలాంటి పొరపాట్లు లేకుండా పరీక్షలు సాఫీగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. అభ్యర్థులు పరీక్ష హాల్‌లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లను, పుస్తకాలను తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు పరీక్ష ముగిసే వరకు అనగా మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష హాల్‌లోనే వుండాల్సి ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఒరిజనల్ ఫోటో గుర్తింపు కార్డు (పాస్‌పోర్టు, పాన్ కార్డు, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి)ను పరీక్షా కేంద్రాల వద్ద అధికారులకు చూపించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ (0863-2234014) ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడారు. జిల్లాలో 9778 మంది పరీక్షకు హాజరవుతున్నారని, నరసరావుపేటలో-25, సత్తెనపల్లి-2, చిలకలూరిపేటలో ఒక పరీక్ష కేంద్రంలో పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద రిసెప్షన్ ఏర్పాటు చేయాలని, తాగునీరు, నిరంతర విద్యుత్, మెడికల్ క్యాంప్ ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవిన్యూ అధికారి అజయ్ కుమార్, రెవెన్యూ డివిజినల అధికారులు రమణకాంతరెడ్డి, మురళి పాల్గొన్నారు.

శిశువులను అపహరిస్తే గుర్తించే అలారం

(మొదటి పేజీ తరువాయి)

వుల అపహరణ జరుగుతున్న నేపథ్యంలో నిఘా కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. పుట్టిన శిశువులకు, తల్లులకు ఒక ట్యాగ్ వేసి వారిద్దరూ వేరుకాకుండా ఉండేందుకు నిఘా పెడతామని, ఎవరైన శిశువుల అపహరణకు పాల్పడితే వెంటనే గుర్తించే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ ట్యాగ్‌లను ఎవరైనా తొలగించాలని ప్రయత్నిస్తే వెంటనే అలారం సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేస్తుందని వివరించారు. ఆసుపత్రిలో ప్రస్తుతం 40 రీడర్లు, అలారంలను అమర్చినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయనున్న ఇన్‌ఫాంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు ఖర్చు పెడుతుందని, తొలివిడతగా రూ.7 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.

పెరుగుతున్న ఫ్లెక్సీ యుద్ధాలు

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుగా అధికార పార్టీ నాయకులు సిద్ధం అంటూఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తున్నారు. వైసిపికి పోటీగా దేనికైనా 'సై' అంటూ భారీగా ఎత్తున వైసిపి ఫ్లెక్సీలకు పక్కనే వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఆవేశపూరితమైన కార్యకర్తలు ఏదోఒక ఫ్లెక్సీని తొలగిస్తే పెద్ద వివాదం ఏర్పడటం, పోలీసులు వీరిని నియంత్రించడానికి గంటల తరబడి సమయం వెచ్చించడం పరిపాటిగా మారింది. శ

ుక్రవారం తూర్పు నియోజకవర్గంలో టిడిపి ఫ్లెక్సీలపై వైసిపికి చెందిన ఫ్లెక్సీలను కొంతమంది అంటించారు. దీంతోటిడిపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. టిడిపి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైసిపి ఫ్లెక్సీలను తొలగించారు. రోడ్డుపై బైటాయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముట్టడించారు. తాము హోర్డింగ్‌ల నిర్వాహకుల నుంచి అనుమతి తీసుకుని ఫ్లెక్సీలు వేసుకున్నామని వీటిపై వైసిపినాయకులు ఫ్లెక్సీలు ఎలాఏర్పాటు చేస్తారని టిడిపి తూర్పు నియోజకవర్గం ఇన్‌ఛార్జి నశీర్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ఫ్లెక్సీలు తొలగిస్తుండటంతో పోలీసులు,వైసిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో టిడిపి నేతలకు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. టిడిపి ఎంపి అభ్యర్థి పేమ్మసాని చంద్రశేఖర్ ఫ్లెక్సీలపై పర్మిషన్ లేకుండా స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ నశీర్ అహ్మద్, వి.శ్రీనివాస్ తదితరులు వైసిపి ఫ్లెక్సీలను తొలగించారు. పోలీసులకు టిడిపి కార్యకర్తలకు మధ్య వాగ్వావాదం జరిగింది. తరువాత బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా మునిసిపల్ కార్యాలయంకు వచ్చిన టిడిపి నాయకులు మునిసిపల్ అదనపు కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. పెమ్మసాని చంద్రశేఖర్ ప్రైవేటు సంస్థలకు చలానాలు కట్టి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుంటే వాటి మీద పర్మిషన్లు లేకుండా ఎమ్మెల్యే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి గొడవలు సృష్టించాలని చూస్తున్నారని అన్నారు. నగరపాలకసంస్థ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. అనుమతి లేని వైసిపి ఫ్లెక్సీలు తొలగించాలని కోరారు.

డయేరియా లక్షణాలతో మహిళ మృతి

(మొదటి పేజీ తరువాయి)

మర్మతులు చేయటం, ఆ సందర్భంగా ఓ ప్రైవేటు కార్మికుడు కూడా చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నీటి కలుషితం విషయంలో వాస్తవాలు లేకపోలేదన్న వాదనలు కూడా ప్రజల నుంచి వినవస్తున్నాయి.

స్పందించిన కమిషనర్, ఎంహెచ్‌వో

ఘటనపై మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెలెన్ నిర్మల స్పందించారు. హుటాహుటిన ఎంహెచ్ఓ ఆ ప్రాంతానికి చేరుకుని స్థానికుల ద్వారా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డయేరియా సోకిందనటంలో వాస్తవం లేదన్నారు. ఎనిమిది మంది ఉన్న కుటుంబంలో ముగ్గురికి వాంతులు, విరోచనాలయ్యాయని, వారు మంగళవారం తెనాలి జిజిహెచ్‌లో చేరి చికిత్స పొందారని, గురువారం వారిని గుంటూరు జిజిహెచ్‌కు తరలించారన్నారు. వారిలో ఇద్దరు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారని, వృద్ధురాలు మాత్రం చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. వారు తీసుకున్న ఆహారం కలుషితం కారణంగానే ఆరోగ్య సమస్య తలెత్తినట్టు చెప్పారు. వారు ఇంట్లో ఉపయోగించేది కూడా మున్సిపల్ వాటర్ కాదని, మినరల్ వాటర్ అని చెప్పారు. మృతి చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులను కూడా కలిసి వివరాలు సేకరిస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న మనోహర్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నిందితులను శిక్షించాలని పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబసభ్యుల నిరసన

.ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రావిపాడు రోడ్డులో కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న మెడిశెట్టి శివ కోటేశ్వరరావు గత ఆదివారం కొబ్బరిబొండాల దుకాణం మూసి నరసరావుపేట పట్టణంలోని ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు గోపిరెడ్డి అనే వ్యక్తి తన ఇద్దరు స్నేహితులతో ద్విచక్రవాహనంపై మద్యం మత్తులో వేగంగా వచ్చి డీ కొట్టిన ఘటనలో శివకోటేశ్వరరావు చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మరణించాడు. శివ కోటేశ్వరరావు మృతికి కరణమైన వారిపై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని రూరల్ పోలీసు స్టేషన్ ఎదుట శివకోటేశ్వరరావు మృతదేహంతో కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మృతికి కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, ఏడాది వయసు కుమారుడు ఉన్నారు.

షాపుల అనుమతులు రెన్యువల్ చేయించుకోవాలి

ప్రజాశక్తి తెనాలిరూరల్

పట్టణంలో దుకాణదారులు తమ లైసెన్సులను ఈ నెల 29లోగా రెన్యువల్ చేయించుకోవాలని, కొత్తషాపులు కూడా అనుమతులు పొందాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ డి.వి శివప్రసాద్ కోరారు. మారిసిపేటలోని కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొత్తగా అనుమతులకు, అనుమతుల రెన్యువల్ కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు కార్యాలయం పనివేళ్లలో సంప్రదించవచ్చునన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ : ఏకలవ్య విగ్రహానికి నిత్య పూలదండలు వేసే కార్యక్రమం 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా 100 మంది నిరు పేదలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ గోపి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో దేవరకొండ చంటి, పాలపర్తి హరిబాబు, దుర్గారావు, చిన్న గోపి, మూకిరి ప్రసాదు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No. 955/2022
in
O.S. No. 35/2021

పొన్నపాటి రామిరెడ్డి @ రాములు
వర్సెస్ ..వాది/పిటిషనర్
ఇనగనూరి రమణారెడ్డి & అదర్స్
..ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To:
R5: కుదారి సందిప్ కుమార్,
S/o. సంతూష్ రావు,
R/o.Dr. No. 4-22-27/5, ప్లాట్ నెం. యస్.యఫ్.ఐ, మనవి హోమ్స్, 2వ లైన్, భాగ్యనగర్, గుంటూరు సిటీ & జిల్లా.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారీ నిమిత్తము శ్రీ కోర్టు వారు **తే.12-03-2024** న ఉదయం గం॥10-30 నిముషములకు, పై కోర్టులో స్వయంగా గాని, లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షము తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 12-03-2024

ఇట్లు
శ్రీ జి.టి. శివశర్మ
వాది తరుపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.

స్థలం: దరిశి
తేది: 23-02-2024

ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల సమ్మె సంపూర్ణం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా, అలాగే దేశ వ్యాప్తంగా అన్ని ఆర్ఆర్బిలను విలీనం చేయటం ద్వారా నేషనల్ రూరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు మద్దతుగా శుక్రవారం ఆలిండియా రీజనల్ రూరల్ బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ దేశవ్యాప్త పిలుపు మేరకు గుంటూరులో చైతన్య గోదావరి, గ్రామీణ బ్యాంకు సమ్మె విజయవంతం అయ్యింది. గుంటూరుతోపాటు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లోని దాదాపు 250కిపైగా సిజిజిబి బ్రాంచిలలో వందశాతం సమ్మె జరిగినట్లు సిజిజిబి ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోడా శ్రీనివాసరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహ్మద్ మజీద్, ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎమలయ్య తెలియ జేశారు. సమ్మెకు సహకరించిన ఉద్యోగులు, అధికారులకు, ఖాతాదారులకు వారు ధన్యవాదాలు తెలిపారు. సమ్మె డిమాండ్లు అయిన సర్వీసు రూల్స్ సవరణ, పార్ట్టైమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ, పూర్తి స్థాయి వేతన నిర్మాణం, పింఛను సమానత్వాన్ని సక్రమంగా అమలు చేయటం, సర్వీసు రూల్స్ ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, కంప్యూటర్ ఇంక్రిమెంట్ తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు. డిమాండ్లపై సానుకూలంగా స్పందించని పక్షంలో మార్చిలో రెండ్రోజుల సమ్మె చేస్తామని నాయకులు హెచ్చరించారు.

గోరంట్లలో మూతబడిన సిజిజిబి బ్యాంకు

ఆర్బికేల ద్వారా శనగల కొనుగోలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పండిన శనగలను ఈనెల 28నుంచి కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. క్వింటాలు మద్ధతు ధర రూ.5440కి రైతు భరోసాకేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. శనగపంట పండించిన రైతులు ఈనెల 28 నుంచి రైతు భరోసాకేంద్రాల వద్ద సిఎం యాప్లో పేర్లు నమోదుచేసుకోవాలని ఆమె కోరారు. సందేహాలు ఉంటే రైతు భరోసాకేంద్రాల వద్ద సంప్రదించాలన్నారు.

దోమలను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం

ప్రజాశక్తి తెనాలి :దోమలను నియంత్రించడంలో ఏమాత్రం అలసత్వం వహించినా ప్రమాదమేనని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సుల్తానాబాద్ లో నిర్వహించిన ర్యాలీలో జిల్లా మలేరియా అధికారి తో కలిసి ఆమె పాల్గొన్నారు. సచివాలయ ఆరోగ్య సిబ్బంది, మలేరియా, ఫైలేరియా సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు. జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ పూర్తి వస్త్రధారణ, దోమతెరలు వాడుట, కిటికీలకు తలుపులకు మెష్ లు అమర్చుకొనుట ద్వారా దోమ కాటుకు గురికాకుండా ఉండవచ్చునన్నారు. మున్సిపల్ కార్యాలయ శానిటేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న శానిటేషన్, కాలువలలో లార్వి సైట్స్ మందును పిచికారి చేయించడం పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికా రిణి డాక్టర్ మహిత, అసిస్టెంట్ మలేరియా అధికారి సిహెచ్ ప్రభాకరరెడ్డి, సిబ్బంది ఎ.బాల చంద్రమౌళి, ఎస్ ఉమాకాంత్, శివగణేష్, జి రవికుమార్, డి శ్రీనివాసరావు, బి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధికి ఐసిటి దోహదం : రెక్టార్

ప్రజాశక్తి - ఎఎన్యు

దినదినాభివృద్ధి చెందుతున్న టూరిజం రంగంలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తో విస్తృత అభివృద్ధి సాధించే అవకాశాలు ఉన్నాయని రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి అన్నారు. వర్సిటీలోని టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ హెరిటేజ్ టూరిజం డెవలప్మెంట్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టర్ మాట్లాడుతూ టూరిజం విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కీలకోపన్యాసకులుగా సెంట్రల్ యూనివర్సిటీ (తమిళనాడు) నుంచి పాల్గొన్న ప్రొఫెసర్ రఘు మాట్లాడుతూ హెరిటేజ్ టూరిజంకు ఐ సి టి వాడకాన్ని ఇతోధికంగా పెంచుకోవాలని, శాస్త్రీయమైన, ఆమోదయోగ్యమైన ఉదాహరణలతో వివరించారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డైరెక్టర్ జె .ఎన్ ఎస్. గోపాల్ నాయుడు మాట్లాడుతూ పర్యాటక రంగ ప్రోత్సాహం విషయంలో స్థానిక కళల పట్ల ఆదరణ, ప్రోత్సాహం వల్ల మాత్రమే సందర్శనీయ ప్రదేశాలలో అభివృద్ధి చెందుతుందని వివరించారు. దేశంలో పర్యావరణ ప్రాధాన్యత, ఎకో టూరిజం నిర్వహణకు కావలసిన మెలకువలను వివరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చల్లపల్లి స్వరూపారాణి మాట్లాడుతూ పర్యాటకం పూర్వకాలం నుంచి ఉన్నదని దానికి సాంకేతికతను జోడించి అభివృద్ధికి బాటలు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. హైదరాబాద్ కు చెందిన మరొక వక్తగా పాల్గొన్న ప్రొఫెసర్ గోవిందరాజు మాట్లాడుతూ పర్యాటక రంగ పరిశ్రమ, హెరిటేజ్ టూరిజం విశిష్ట గుణాలను, ప్రోత్సాహక అభివృద్ధి గురించి వివరించారు. టూరిజం మేనేజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లోని లంబసింగ్, అరకు ప్రాంతాల్లో జరిగిన పర్యాటక రంగ అభివృద్ధి గురించి వివరించారు. సదస్సులో తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ, ప్రభుత్వ మహిళా కళాశాల గుంటూరు, విజయవాడ స్టెల్లా కళాశాల, మంగళగిరి సీకే డిగ్రీ కళాశాల, నన్నయ యూనివర్సిటీ పరిశోధకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పరిశోధనా ధోరణి పెరగాలి

ప్రజాశక్తి ఏ ఎన్ యు :నేర్చుకునే విద్య, విజ్ఞానం మన జీవితంలో అంతర్భాగమై ఉంటేనే ఆ జీవితానికి, ఆ విద్యకు సార్థకత ఉంటుందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగంలో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ సస్టైనబుల్ టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొని విసి రాజశేఖర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పరిశోధకులుగా మారి నూతన అంశాలపై అధ్యయనం చేయాలని సూచించారు. సమాజంలో సమతుల్యం ఉండాలని సాంకేతికతతో పాటు అధునాతన పరిజ్ఞానం ఉపయోగించటం అవసరమని సూచించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం రోజు వారి జీవితంలో స్థిరత్వం గురించి మాట్లాడుతోందని, పునరుత్పాదక శక్తి సౌర ఘటాలపై భారత ప్రభుత్వం దృష్టిసారించిందని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రికల్ వాహనాల తయారీ, లిథియం అయాన్ బ్యాటరీల వాడకం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ గిరిబాబు, డాక్టర్ బి. వి. ఎస్. ప్రసాద్, ప్రొఫెసర్ సురేష్ రెడ్డి, డాక్టర్ కే. ఈ. కృష్ణమూర్తి కన్వీనర్ గా వ్యవహరించిన ఆచార్య ఆర్. రమేష్ రాజు ,డాక్టర్ కే. బాలమురళీకృష్ణ, అధ్యాపకులు పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లైంట్ పల్నాడుజిల్లా, నూజెండ్ల మండం, త్రిపురాపురం శివారు జంగాలపల్లి గ్రామ నివాసి పాశం అంకమ్మ గారి కుమారుడు కోటేశ్వరరావు, సెల్: 9177398150 ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

వినుకొండ ఎస్.ఆర్ఓ. నందు మా క్లైంటు పాశం కోటేశ్వరరావు పేర రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు దనెం. 4808/2005, ది. 03-12-2005ను మా క్లైంటు జిరాక్స్ తీయించు నిమిత్తం ది. 19-02-2024 జంగాలపల్లి గ్రామం నుండి వినుకొండ వెళ్తుండగా సదరు దస్తావేజు మార్గమధ్యంలో జారిపడిపోయినది. తదుపరి ఈ దస్తావేజు కొరకు వెతికినను కనిపించలేదు. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల క్రింద తెలిపిన నా అడ్రస్కు కానీ లేక మా క్లైంటు అడ్రస్కు గానీ తెలియజేయగలరు.

పి.సైదారావు, బికాం., బి.ఎల్.,
అడ్వకేట్,
లాయర్స్ స్ట్రీట్, కొత్తపేట,
వినుకొండటౌన్, పల్నాడుజిల్లా.
సెల్ : 9440825595

ఇసుక లారీ బీభత్సం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇంటి మీదకు దూసుకెళ్లిన లారీ

విజయవాడ క్లబ్ రోడ్డుపై ఇసుక లారీ శుక్రవారం బీభత్సం సృష్టించింది. తృటిలో పెనుప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గుండిమెడ క్వారీతో పాటు దుగ్గిరాల మండలోని గొడవర్రు తదితర ఇసుక క్వారీల నుంచి వచ్చే భారీ వాహనాలు విజయవాడ రేపల్లె కరకట్ట మీదకు వచ్చి విజయవాడ క్లబ్ సమీపంలోని ర్యాంపు గుండా కిందకు దిగి సిఎస్ఆర్ కల్యాణ మండపం మీదుగా బైపాస్రోడ్డు వచ్చి ఇసుక రవాణా చేస్తున్నాయి. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అర్ధరాత్రి రెండు గంటల దాకా వేలాది వాహనాల్లో ఇసుక తరలిస్తున్నారు. శుక్రవారం కరకట్ట నుంచి కిందకు దిగే క్రమంలో అదుపు తప్పిన లారీ ఓ ఇంటి మీదకు దూసుకెళ్లింది. ఓ ఇంటి గోడ తగిలి ఆగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ క్రమంలోనే ఓ ట్రాక్టర్ను లారీ ఢీకొట్టింది. లారీ దెబ్బకు ఇంటి గోడ కూలిపోవడంతో పాటు ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందరగా పడిపోయాయి. ఇంట్లో ఉన్న వారు కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. తృటిలో ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ను స్థానికులు నిలదీశారు. గతంలో ఇదే కట్టపై ఇసుక టిప్పర్ ఢీకొని ఓ యువకుడి అంగవైకల్యం ఏర్పడింది. కరకట్టపై భారీ వాహనాలు నిషేధించాలని స్థానికులు కోరుతున్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న రైతులు

ప్రజాశక్తి - తుళ్లూరు :రాజధాని ప్రాంతం వెంకటపాలెంలో అక్రమ మట్టి తరలింపును రైతులు శుక్రవారం అడ్డుకున్నారు.లారీలకు అడ్డుగా నిలుచున్నారు. తమ ప్లాట్లలో అక్రమంగా మట్టిని తవ్వి లారీల్లో తరలించడంపై రైతులు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ మట్టి అక్రమ తరలింపు ఆగడం లేదని రైతులు వాపోతున్నారు. పోలీసులు అక్రమ మట్టి తరలింపును నిలువరించాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

హత్య ప్రదేశాన్ని పరిశీలించిన డీఎస్పీ

ప్రజాశక్తి-ఈపూరు

బొల్లాపల్లి మండలం మాలపాడు తండాకు చెందిన భూక్య తులసి నాయక్ (47) ఈపూరు మండలం అగ్ని గుండాల సమీపంలో ఎన్ఎస్పి కాల్వకట్ట పక్కన హత్య చేయబడినట్లు పోలీసులు నిర్ధారించారు. తులసి నాయక్ కు చెందిన టీవీఎస్ ఎక్సెల్ను రెండు కిలోమీటర్లు దూరంలో తగలబెట్టినట్లు గుర్తించారు. హత్య జరిగిన ప్రాంతాన్ని, కాలిపోయిన టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని నరసరావుపేట డిఎస్పి విఎస్ఎన్ వర్మ ,రూరల్ ఇన్చార్జి సిఐ ఎస్ సాంబశివరావు తో కలిసి పరిశీలించారు.క్లూస్ బృందం ఎస్సై అబ్దుల్ రహీం, ఏఎస్ఐ సురేంద్ర హత్య జరిగిన ప్రాంతంలో రక్తపు మరకలు, వేలిముద్రలను సేకరించారు.అలాగే పోలీసు జాగిలాలతో గాలించగా హత్య జరిగిన ప్రదేశం నుండి పోలీస్ జాగిలం తగలబెట్టిన వాహనం వద్దకు వెళ్లి ఆగింది. మతుని భార్య భూక్య వాగిబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రాజు

దుర్గిలో హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - మాచర్ల

మండల కేంద్రమైన దుర్గిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దుర్గి మండల విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో రాజు మాట్లాడారు. దుర్గి మండలంలో 1,000 మందికి పైగా పాఠశాల స్థాయి నుండి జూనియర్ కాలేజి విద్యార్థులున్నారని, వారికోసం మండల కేంద్రంలో ప్రభుత్వం హాస్టల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వం హాస్టల్స్‌ను ఏర్పాటు చేసి పేద విద్యార్థులు చదువును దిగ్విజయంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ నిత్యం పోరాడుతుందని చెప్పారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతిష్‌కుమార్, ఇతర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ, విజన్ ఫౌండేషన్ లింగారావుపాలెం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన యడ్లపాడులోని పిఆర్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఉంటుందని నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. షుగర్, బిపి పరీక్షలు చేసి రెండు నెలలకు సరిపడా మందులు ఇస్తామని పేర్కొన్నారు. శిబిరాన్ని సీనియర్ డాక్టర్ ఎల్.మోహన్ భాస్కర్ పర్యవేక్షిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న రెడ్ క్రాస్ ప్రతినిధులు

వాగ్దేవి కాలేజీలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రోటరీ 119వ వార్షికోత్సవం సందర్భంగా రోటరాక్ట్ సహకారంతో స్థానిక వాగ్దేవి కళాశాలలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ జిల్లా వైస్‌చైర్మన్ పి.వి.ఎం.శరత్‌బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి, విపత్తుల సంబంధించి నష్టానికి గురైన వారికి, ప్రమాదానికి గురై రక్తం అవసరమైన వారికి సహాయం అందించడంలో రెడ్‌క్రాస్ ఎల్లవేళలా ముందుంటుందని చెప్పారు. దానిలో భాగంగానే రోటరీ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్త దానం ప్రాణ దానంతో సమాధానమన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని చెప్పారు. రోట్రాక్ట్ అడ్వైజరి కమిటీ చైర్మన్ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ 119 ఏళ్ల రోటరీ చరిత్రలో ఎన్నో మైలురాళ్లున్నాయని వివరించారు. ఇండియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సేవాకార్యక్రమాలు చేస్తోందని చెప్పారు. విద్య, వైద్య అంశాల్లో ప్రత్యేకంగా దృష్టిపెట్టి పని చేస్తున్నామనివ అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, రోట్రాక్ట్ ప్రెసిడెంట్ సుభాష్, కళాశాల యాజమాన్యం, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫణిదం, పిడుగురాళ్ల, చిలకలూరిపేటలో నిరసనలు

కేంద్ర ప్రభుత్వ తీరుపై రైతులు, కార్మికుల నిరసన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఢిల్లీ సరిహద్దుల్లో పోరాడుతున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం దుర్మార్గ దాడితో రైతులు మృతి చెందడంపై రైలు, కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వం, హర్యానా ప్రభుత్వ తీరుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిరసన ప్రదర్శనలు చేశారు. ఇందులో భాగంగా సత్తెనపల్లి మండలం ఫణిదంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. మృతులకు నివాళు లర్పించారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని కోరుతూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శన చేస్తుంటే హర్యానా రాష్ట్రం కానూరి సరిహద్దులో హర్యానా పోలీసులు సాగించిన దుర్మార్గమైన దాడిలో 24 ఏళ్ల శుభ్ కరణ్‌సింగ్ అనే యువ రైతు మృతి చెందగా గుండె ఆగి మరో ఇద్దరు చనిపోయారని చెప్పారు. రైతులు, వ్యవసాయం పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉన్న వైఖరికి ఇది నిదర్శనమన్నారు. యువ రైతు మతికి కారణమైన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.పూర్ణచంద్రరావు, బి.ప్రసాద్, కౌలురైతులు నాగేశ్వరరావు, రామయ్య, పాములయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని బ్యాంక్ సెంటర్ నుండి మసీదు సెంటర్ మీదుగా ఐలాండ్ సెంటర్ వరకు రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని సంక్షోభంలో నెట్టే విధానాలను నరేంద్రమోడీ ఆలంబిస్తు న్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేస్తుంటే భాష్పవాయువు ప్రయోగిం చడం, రబ్బరు బుల్లెట్లతో కాల్పులు దారుణమన్నారు. రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు ఉల్లిగడ్డలు నాగేశ్వరావు మాట్లాడుతూ అధికారంలో వస్తే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని, రైతుల రునాలు రద్దు చేస్తామని హామీనిచ్చిన బిజెపి ఇప్పుడు రైతులను పొట్టన పెట్టుకుంటోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 750 మంది రైతులు మరణించారని, ఇది దేశానికి సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.రాంబాబు, బి.నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటకృష్ణ, సిహెచ్.వెంకటప్పయ్య, జి.కోటేశ్వరరావు, కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. నాయకులు ఎస్.బాబు, ఎస్.లూథర్, పి.భారతి, టి.ప్రతాప్‌రెడ్డి, టి.సుబ్బారెడి, ఆంజనేయ నాయక్, పి.రాజు, ఎస్.కృపారావు, బాబూరావు, ఎన్.సుబ్బాయమ్మ, భగత్‌సింగ్, ఎన్.శివ, పి.రామారావు, విజయనిర్మల, ఎం.రాధాకృష్ణ పాల్గొన్నారు.

21 మందికి సిఎం సహాయనిధి చెక్కులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పేదల ఆరోగ్యానికి వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల్లేక, ఆ పథకం పరిధిలోకి రాని వ్యాధులకు చికిత్స పొందిన 21 మందికి రూ.20.45 లక్షలను పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణ ప్రకాష్‌నగర్‌లోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు రూ.లక్షల విలువైన వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. చికిత్స పొంది ఆసుపత్రి నుండి ఇంటికి వెళ్లే ఇక జీవన భృతి కింద రోగి ఖాతాకు నగదు జమ చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1059గా ఉన్న వ్యాధుల సంఖ్యను 3257కు పెంచి, వైద్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటివరకు నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో రూ.1.80 కోట్లు అందించామన్నారు.

ఎవరి కోసం ప్రచారం చేయాలి?

ప్రజాశక్తి - బెల్లంకొండ

అధికార పార్టీ ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించగా టిడిపి-జనసేన అభ్యర్థి ఎవరో తేలక శ్రేణులు తికమకలో ఉన్నాయి. పార్టీని గెలిపించుకోవాలంటే ఇప్పటి నుండే ప్రచారం చేసుకోవాల్సి ఉంటుందని, అయితే అభ్యర్థి ఎవరు? తాము ఎవరి కోసం పని చేయాలి? అనేది నిర్ణయం కాకుండా పని ఎలా చేయాలని కిందిస్థాయి శ్రేణులు పైస్థాయి నాయకుల వద్ద వాపోతున్నారు. అభ్యర్థి ప్రకటన ఆసల్యమైతే ద్వితీయ శ్రేణి నాయకులను అధికార ఆకర్షిస్తుందని, ఏదో ఒక విధంగా తమవైపు తిప్పుకుంటుందని ఆందోళనకు గురవుతున్నారు.

ఊరు శిథిలం.. జ్ఞాపకం పదిలం..

కృష్ణా నదిలో నీరు లేక బయట పడుతున్న పులిచింతల ముంపు గ్రామాలు

నీటి నుండి బయట పడిన బోధనంలోని ఇళ్లు

ప్రజాశక్తి - బెల్లంకొండ

పులిచింత ప్రాజెక్ట్ కింద ముంపునకు గురైన మండలంలోని పలు గ్రామాలను ఆయా గ్రామాల్లో గతంలో నివసించిన ప్రజలు చూసి కన్నీరు పెట్టుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు లేకపోవడం, గ్రామాలన్నీ పూర్తిగా బయటపడటంతో ఆయా గ్రామాల్లో నివసించిన ప్రజలు తమ ఇళ్లను చూసుకోవడానికి వెళ్తున్నారు.'చూడు చూడు నీడలు పేదవాళ్ల వాడలు' అన్న శ్రీశ్రీ కవిత నేడు పాడు భూమిగా మారిన గ్రామాల స్థితిని అద్దం పడుతోంది. మండలంలోని బోధనం, కేతవరం, చిట్యాల, చిట్యాల తండా, గోపాలపురం, కోళ్లూరు, పులిచింత తదితర గ్రామాలు ప్రాజెక్టు ముంపు గ్రామాలు కావడంతో ప్రజల్ని ఖాళీ చేయించారు. ప్రతి గ్రామంలో 150 ఇళ్ల వరకూ ఉండేవి. పొలం ఉండి కాస్తంత ఆర్థిక స్తోమత ఉన్నవారు చిన్నపాటి డాబాలు నిర్మించుకోగా, మిగతావారు పూరిపాకల్లోనే నివసించే వారు. ఉదయమంతా పొలం పనులు చేసుకున్న జనం సాయంత్రానికి సెంటర్‌లోలో, ఎక్కడైనా అరుగుమీదకో చేరి కబుర్లు చెప్పుకునేవారు. డాబా ఇల్లున్న వారైతే తమ ఇంటి అరుగుల మీదే కూర్చుని చుట్టుపక్కల వారిని పిలిచి ఆ సంగతి.. ఈ సంగతి అని

ఎమ్మాజీగూడెం పొలాలు.. ఆ పక్కనే ఒకనాటి రహదారి

బోధనంలోని కమ్యూనిస్టు స్తూపం

మాట్లాడుకునేవారు. ప్రాజెక్టు పూర్తవడంతో వారంతా ఇప్పుడు వేర్వేరు ప్రాంతాలకు పంపివేయబడ్డారు. అనంతరం వారున్న ఇళ్లన్నీ నీటిలో మునిగాయి. అయితే ప్రస్తుతం నీరేమీ లేకపోవడంతో అవన్నీ ఇప్పుడు బయటకు కనిపిస్తున్నాయి. ఒకనాడు తాము బతికిన ఇళ్లు.. తమకు ఆశ్రయమిచ్చిన అరుగులు, తాము సాగు చేసిన పొలాలను చూసుకునేందుకు ఆయా ప్రాంతాల వాసులు వచ్చిపోతున్నారు. జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు. కొంతమంది స్నేహితులతో వచ్చి దూరంగా కొండ మీద నుండి చూసుకుని 'అదుగో మా ఇల్లు... ఆ చెట్టు మోడు ఉందే దాని పక్కనే మా పొలం' అని చూపించుకుని భావోద్వేగానికి లోనవుతుంటే.. మరికొందరు దగ్గరి వరకూ వెళ్లి వాటిని తడిమి మరీ కంట చెమ్మగిల్లుతున్నారు. ఇంకొందరు భూమితో తమకున్న బంధాన్ని మర్చిపోలేక గేదెల కోసమని జొన్న, గడ్డి సాగుకు ఉపక్రమించారు.

నయవంచన మోడీని సాగనంపాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం, నయవంచన మోడీని సాగనంపాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వ నిరంకుశత్వానికి బలైన యువరైతు శుభ్‌కరణ్ సింగ్ మృతికి నిరసనగా శుక్రవారం ఉండవల్లి సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ మృతుని కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసులపై ఐపిసి సెక్షన్ 302 ప్రకారం ఎఫ్‌ఆర్ నమోదు చేయాలని కోరారు. ఈ ఘటనపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి విచారణ జరపాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ఢిల్లీ పోరాట విరమణ సందర్భంగా గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరారు. విద్యుత్ సంస్కరణ బిల్లును ఎత్తివేసి స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని కోరారు. ధ్వంసం చేసిన ట్రాక్టర్లకు మరమ్మతు ఖర్చులు ఇవ్వాలన్నారు. ఈ క్యాక్రమంలో ఎం.శ్రీనివాసరెడ్డి. కె.ఈశ్వరరెడ్డి, ఎస్‌కె పీరూసాహెబ్, టి.బక్కిరెడ్డి, వీరాస్వామి, సిఐటియు నాయకులు వి.దుర్గారావు, బి.వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, సాంబశివరావు, చింతా శ్రీరామ్, ఎ.శౌరిబర్తులం పాల్గొన్నారు.

తాడేపల్లిలో నిరసన

ప్రజాశక్తి - పెదకాకాని : పెదకాకాని సెంటర్లో ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఢిల్లీ రైతు ఉద్యమ రైతులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో రైతు శుభ్ కరణ్ సింగ్ ను కేంద్ర ప్రభుత్వం బలితీసుకుంది. రైతు ఉద్యమం పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతులు కౌలురైతులు కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి అన్నారు. గత రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ముఖ్యంగా రైతులు పండించే అన్ని పంటలకు స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్దత కల్పించాలని,ఒక పర్యాయం పంటరుణాలను మాఫీ చేసి ఆత్మహత్యల నుంచి రైతాంగాన్ని కాపాడాలని, పార్లమెంట్ లో పెట్టిన విద్యుత్ బిల్లు 2020ను ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ రైతు కూలి సంఘం నాయకులు దానబోయిన భాస్కరరావు దర్శి లింగారావు, సిఐటియు నాయకులు రాజా రమేష్ విశివయ్య తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో

సమ్మె హామీలను తక్షణం అమలు చేయాలి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోలు రూపంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎర్రబాలెంలో టి బాబు అధ్యక్షతన జరిగిన రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమ్మె ముగించి నెలరోజులు దాటిన ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలకు జీవోలను జారీ చేయడంలో కాలయాపన చేయడం ఏ మాత్రం సరైనది కాదని అన్నారు. ఎంటిఎంసి లో విలీనం చేసిన మున్సిపల్ కార్మికులకు అప్పటినుండి పెరిగిన వేతనాలు చెల్లించాలని కోరారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి ప్రభుత్వం నియమించిన తొమ్మిది మంది ఉన్నతాధికారులు ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా, ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న వాటర్ ,స్ట్రీట్ లైటింగ్ తదితర మున్సిపల్ కార్మికులకు వేతనాల పెంపును అమలు చేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం అలసత్వం వహిస్తే మరో పోరాటానికి మున్సిపల్ కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు. గుంటూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆర్ వేణు మాట్లాడుతూ కార్మికులు సంఘటితమై దశలవారీగా చేసిన ఆందోళన ల ఫలితంగానే మున్సిపల్ కార్మికుల వేతనా లు పెరుగుతున్నాయని అన్నారు. ఎం టి ఎం సి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు వేతనం ,సంక్రాంతి కానుక ఇప్పటివరకు కార్మికులకు అధికారులు చెల్లించకపోవడంతో కార్మికులు ఆందోళనలో ఉన్నారని వెంటనే అవి చెల్లించాలని కోరారు. గత సంవత్సరం కాలంగా కార్మికులకు పెండింగ్ ఉన్న చెప్పులు ,సబ్బులు యూనిఫామ్ కొబ్బరినూనె ఇవ్వాలని కోరారు. మంగళగిరి ప్రాంతంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నికరంగా నిలిచి పని చేస్తున్నది సిఐటియు మాత్రమేనని అన్నారు. రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ ఏంటి ఏం సి విలీన గ్రామాల మున్సిపల్ కార్మికులను ఆప్కాసులోకి తీసుకునేందుకు చొరవ చూపించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల హక్కులు సాధించేందుకు ఎన్ని ఆటంకాలు ,నిర్బంధాలు కేసులు, జైలు అడ్డు వచ్చిన సిఐటియు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. కార్మిక వర్గానికి సిఐటియు ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి జ్యోతి బస్ , ఎం టి ఎం సి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే మేరీ ఓ రామారావు, టి ఆదిలక్ష్మి డిశ్రీనివాసరావు, నాగమణి, సురేష్ ,పాండు కుచేలరావు, సుందర్ రావు ,చంటి సుబ్బమ్మ, కోటేశ్వరి, దివ్య పార్వతి, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబాలెం సమావేశంలో మాట్లాడుతున్న కె ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి మంగళగిరి :మున్సిపల్ కార్మి కుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోలు రూపంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాల మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం సిహెచ్ పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సిఐటియు రూరల్ మండల కార్యదర్శి యు దుర్గారావు, యూనియన్ పట్టణ అధ్యక్షులు పి పూర్ణ, రూరల్ ఉపాధ్యక్షులు బి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భావనారుషి స్వామి కళ్యాణం

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పద్మశాలీ బజార్‌లోని భద్రావతి సమేత భావనారుషి స్వామి కల్యాణం శనివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఊరేగింపుతో పాటు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

తెలుగు రైతు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-తాడేపల్లి : ఇటీవల దాడికి గురైన తెలుగు రైతు నాయకులు నర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని శుక్రవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో కలిసి స్థానిక నాయకులు పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు కళ్లం రాజశేఖరరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, కెటివి ప్రసాద్, సంజీవరెడ్డి, సుందరరావుయాదవ్ ఉన్నారు.

చర్మకార భవనం పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో ప్రారంభోత్స వానికి సిద్ధమైన చర్మకార భవన సముదాయాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, నియోజక వర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి శుక్రవారం పరిశీలించారు. ఇదే ప్రాంగణంలో డాక్టర్ బాబూజగ్జీవన్ విగ్రహాన్ని పరిశీలించారు.

సంక్షేమ పథకాలతోనే వైసిపి గెలుపు : లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అరాచకాలు.. అవాస్తవాలు.. అక్రమ పొత్తులతో అందలమెక్కడమే ధ్యేయంగా పెత్తందారులంతా ఓవైపు ఉండగా పేదలకు అండగా నిలబడి సంక్షేమ పథకాలతోనే ఎన్నికల బరిలోకి వచ్చిన వైసిపి ఒక వైపు ఉన్నాయని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఒకటవ డివిజన్‌లో కార్యకర్తలు, నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. స్థానిక కార్పొరేటర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ సమావేశానికి కర్నుమ అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం వైసిపికి కంచుకోట అన్నారు. ఇక్కడ రెండు సార్లు గెలిచిన ముస్తఫా నియోజకవర్గం అభివద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసినట్లు చెప్పారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాలపై ప్రజలు ఆధారపడి బతకాల్సి వచ్చేదని ఆరోపించారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ఎన్ని పార్టీలు, ఎన్ని కూటములు కలిసి వచ్చినా వైయస్ జగన్ ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా, నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా,పార్టీ నేతలు గులాం రసూల్, నాహెద్, వాకా శ్రీనివాసరెడ్డి, తోట ఆంజనేయులు, మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ షేక్ సుభాని, అగ్గిపెట్టి రాజు, నూనె ఉమామహేశ్వరరెడ్డి, కోటేశ్వరరావు, పూనూరి నాగేశ్వరరావు, పల్లపు మహేష్, శంగవరపు శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి, వెంకాయమ్మ, కాసు శ్రీకాంత్ రెడ్డి, చిన్న ఈశ్వరరెడ్డి, టి.జనార్దన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు వినోద్ పాల్గొన్నారు.

నేడు సింహాద్రి శివారెడ్డి వర్ధంతి సభ

ప్రజాశక్తి మంగళగిరి :జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సింహాద్రి శివారెడ్డి ఏడో వర్ధంతి సందర్భంగా మంగళగిరి పట్టణంలోని సిపిఎం కార్యా లయంలో ఈనెల 24వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లుగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్ శుక్రవారం ఒక ప్రకటన పేర్కొ న్నారు. వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పాల్గొంటారని తెలిపారు. సిపిఎం సానుభూతి పరులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు కోరారు.

26న తెనాలిలో పసుపు రైతుల ఆందోళన

ప్రజాశక్తి తెనాలి

కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులను ఆదుకోవాలని ఈనెల 26న తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం ఉదయం 10 గంటలకు వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివ సాంబి రెడ్డి పిలుపునిచ్చారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో నెలరోజుల క్రితం అగ్నిప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. ప్రమాదంలో దాదాపు రూ. 100 కోట్లకు పైగా విలువైన పసుపును రైతులు నష్టపోయారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాంబిరెడ్డి గుడివాడ గ్రామంలో పర్యటించారు. రైతులతో మాట్లాడారు. ప్రమాదం జరిగి నెల రోజులు దాటినా అధికారులు స్పందించకపోవడంతో ధర్నాకు పిలుపునిచ్చినట్లు ఆయన చెప్పారు. పసుపు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పి రవి కిషోర్, జ్యోతుల కోటేశ్వరరావు, టి శ్రీనివాసరావు, సిహెచ్ వసంతరావు, ఎస్ కోటేశ్వరరావు, ఎ శివరామకష్ణయ్య, ఎన్ పెదబుచ్చయ్య పాల్గొన్నారు.

పసుపు రైతుల సమస్య పరిష్కరించాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన పసుపు రైతులను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శుభం కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మార్కెట్ ధర ప్రకారం లెక్కించి ప్రభుత్వ నిధుల నుండి లేక సి.యం రిలీఫ్ ఫండ్ నుండి తక్షణమే ఇప్పించాలని కోరారు. జనవరి 19 నాటి మార్కెట్ ధర ప్రకారము పూర్తి స్థాయి ఇన్సూరెన్సు ఇప్పించాలన్నారు. పంట నిల్వలు దెబ్బతినకుండా నిరంతర అధికారుల పర్యవేక్షణ వుండునట్లు కోల్డ్ స్టోరేజిలలో పంట నిల్వ చేసుకున్న రైతులకు, పలు ఉత్పత్తులను నిల్వచేసుకున్న వారికిచట్టబద్ధమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. స్పెషల్ అగ్రికల్చర్ కమిషనర్ సిహెచ్ హరి కిరణ్‌కు వినతి పత్రం అంద జేశారు. కార్యక్రమంలో నాయకులు పి జమలయ్య కొల్లి రంగారెడ్డి, కందుల విట్టల్ రెడ్డి పాల్గొన్నారు.

8న కళా జాగరణ ఉత్సవం

ప్రజాశక్తి-తాడేపల్లి

మార్చి 8వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్టుమెంట్స్, తాడేపల్లి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తాడేపల్లి గణేష్ కళా మందిరం వద్ద కళా జాగరణ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్‌కుమార్ పరుచూరి, వి.చంద్ర ఒబుల్‌రెడ్డి, క్యాట్ అధ్యక్షులు జిఎస్‌ఆర్ మోహనరావు, తాడేపల్లి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు గాదె సుబ్బారెడ్డి తెలిపారు. పెద్దఎత్తున ఈ కళా జాగరణ ఉత్సవంలో జానపదం, వెస్ట్రన్ డ్యాన్సులు, బృందగానం, క్లాసికల్ డ్యాన్స్, డప్పుల దరువులు, కోలాటం, దాండియా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. తాడేపల్లి ప్రాంతంలో మొట్టమొదటి సారిగా జరుగుతున్న కళా జాగరణ ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిన్నమనేని మురళికృష్ణ, కె.శ్రీలక్ష్మి, శేషయ్య, కె.సతీష్ పాల్గొన్నారు.

వినుకొండ నుండే ఎక్కువగా ఫారం-7లు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పెండింగ్‌లో ఉన్న ఫాం-6, 7, 8 సమస్యలను పరిష్కరించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపుతున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చెప్పారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల సంఘం సీఈవో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జి డిఆర్‌ఓ అజయ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వినుకొండ నుండి ఎక్కువగా ఫామ్-7లు వస్తున్నాయని, క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపుతామని చెప్పారు. ఓట్ల లెక్కింపు కోసం కోసం జేఎన్టీయూలో రెండు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గురజాల ఆర్డిఓ రమాకాంత్‌రెడ్డి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో జి.రవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు

విద్యార్థి దశ నుండి రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారణపై పాఠశాలల్లో వ్యాసరచన, చిత్ర లేఖనం పోటీలు పల్నాడు జిల్లా రోడ్డు భద్రత కమిటీ సభ్యులు ఆర్.కె దుర్గా పద్మజ నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు గౌస్‌బాషా, హేమచంద్ర, పురందేశ్వరరావు, చిత్రలేఖనం పోటీలో ప్రతిభ చాటిన కల్యాణి, గీతిక, హిమదుర్గను కలెక్టర్, పల్నాడు జిల్లా రహదారి భద్రత కమిటీ చైర్మన్ ఎల్.శివశంకర్ కలెక్టరేట్‌లో అభినందించారు. వారికి జ్ఞాపికలు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అత్యంత విషాదకరమైన సంఘటనలని, వీటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆడియోతో కూడిన ప్రచార రథం ద్వారా నరసరావుపేట పట్టణంలో ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో రహదారి భద్రత ఎన్జీవో సభ్యులు బంగారయ్య, సాంబశివరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్

టిడ్కో ఇళ్లను గంజాయి, మద్యానికి అడ్డాగా మార్చారు

అధికారంలోకి వచ్చాక పేటకు గుండెకాయలా మారుస్తాం : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

టిడిపి హయాంలో గృహ నిర్మాణంలో మొదటి రెండు స్థానాల్లో ఉన్న చిలకలూరిపేట నియోజకవర్గాన్ని మంత్రి విడదల రజిని అన్ని విధాలుగా అధోగతిపాల్జేశారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు విమర్శించారు. 52 ఎకరాల్లో నిర్మితమైన టిడ్కో గృహ సముదయాన్ని టిడిపి, జనసేన నాయకులతో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో 4,512 టిడ్కో ఇళ్లను యుద్ధప్రాతిపదికన నిరిమంచి పార్టీలకు అతీతంగా, లాటరీ పద్ధతిలో లబ్ధిదార్లకు కేటాయించామని, విద్యుత్ సదుపాయం మినహా అన్నీ కల్పించామని చెప్పారు. అనంతరం అధికారం చేపట్టిన వైసిపి తీరుతో ఇప్పటి వరకు 500 కుటుంబాలు కూడా ఇళ్లల్లోకి చేరలేదని అన్నారు. ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి రజిని చిలకలూరిపేటను లూటీ చేశారని, రూపాయికే ఇల్లు అని చెప్పిన సిఎం జగన్ తర్వాత బ్యాంకు వాళ్లను పంపిస్తున్నారని మండిపడ్డారు. టిడ్కో ఇళ్ల సముదాయాన్ని గంజాయి, మద్యం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారని దుయ్యబట్టారు. టిడిపి అధికారంలోకి వచ్చాక టిడ్కో ఇళ్లను పూర్తిగా పరిశుభ్రం చేసి గృహ ప్రవేశాలు చేయిస్తామన్నారు. ఇక్కడికి డబుల్ లైన్ రోడ్ వేస్తామని, పోలీస్ అవుట్‌పోస్టు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మిగిలిపోయిన రెండు వేల ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేయడంతోపాటు ఆస్పత్రి, పాఠశాలను సమకూరుస్తామని, చిలకలూరిపేటకు, బైపాస్‌కు మధ్యలో గుండెకాయ లాంటి ప్రదేశంగా టిడ్కో ఇళ్ల సముదాయాన్ని తీర్చిదిద్దుతామని హామీనిచ్చారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త టి.రాజారమేష్, ఇరు పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు, అంగన్వాడీలు

బాలికలను ఉన్నతంగా ఎదగనివ్వాలి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలోని గురుకుల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మిరియాల వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీలత మాట్లాడుతూ మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. బాల్య వివాహాలు చేయొద్దని, ఆడపిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయినప్పటికీ లింగ వివక్షత తప్పడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. హక్కుల గురించి తెలుసుకుని వివక్షను ఎదిరించాలన్నారు. వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ చేశారు. అడిషనల్ సిడిపివో సంతోషి కుమారి, సూపర్‌వైజర్ అనంతలక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

బాల్యవివాహాలు అనర్థదాయకమని, నిర్ణీత వయస్సు వచ్చిన తర్వాతే వివాహాలు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, నాగమణి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై శుక్రవారం మండలంలోని తుమృకోట, మంచికల్లు, తదితర గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌మీద, మానవ అక్రమ రవాణా మీద అవగాహన కల్పించారు. ప్రమాదంలో పడినప్పుడు వ్యవహరించాల్సిన తీరును వివరించారు.

ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎన్నికైన వారు ఆలయల అభివద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు సూచించారు. స్థానిక వేణుగోపాల స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేణుగోపాల స్వామి దేవస్థానం, వీరాంజనేయ స్వామి దేవస్థానం, ఖాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానాలకు సంబంధించి 21 మంది అభివృద్ధి కమిటీ సభ్యులతో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి సిహెచ్.సాంబశివరావు అధ్యక్షత వహించగా మంత్రి మాట్లాడుతూ రాజుపాలెం మండలంలోని నేతి వెంకన్న దేవాలయ అభివృద్ధి కోసం రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఆలయ సభ్యులతో ఇవో తమ్మా సత్యనారాయణ ప్రమాణం చేయించగా చేసిన వారిలో

అంకాళ్ల ప్రభుదాస్, రావిక్రింద మల్లికార్జునరావు, అంకాళ్ల కోటేశ్వరి, అంజులదుర్గా, లక్ష్మీ తిరుపతమ్మ, ఆర్.హైమావతి, బి.వెంకట మురళి, వి.ఆదిలక్ష్మి, సీతారామలక్ష్మి ఉన్నారు. యార్డు చైర్మన్ పి.బాబురావు, పి.బాబురావు, అచ్యుత శివప్రసాద్, ఎ.రమేష్ పాల్గొన్నారు.

ల్యాండ్ టైంట్లింగ్ చట్టం రద్దు కోసం లాయర్ల దీక్షలు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజల ఆస్తులకు భద్రత లేని ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినుకొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం కోర్టు వద్ద రిలే దీక్షలు చేపట్టారు. వీరికి టిడిపి, జనసేన, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలతోపాటు ప్రజాసంఘాలు సంఘీభావం తెలిపాయి. టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు దీక్షలకు సంఘీభావంగా మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని టైటిలింగ్ యాక్ట్‌ను ఏపీలో అమలు చేయటం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు లాంటి భూ ఆక్రమణ దారులకు అవకాశంగా ఈ చట్టం మారుతుందన్నారు. న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా జగన్‌రెడ్డి పరిపాలన ఉందన్నారు. ప్రజల ఆస్తుల వివాదాల్లో న్యాయం కోసం పోరాడే పరిస్థితి లేకుండా జగన్‌రెడ్డి ప్రత్యేక చట్టం తెచ్చారని విమర్శించారు. రాజధాని రైతులకు జరిగిన అన్యాయంపై కోర్టును ఆశ్రయించడం వలన న్యాయం జరిగిందని, కొత్త చట్టం వస్తే ఈ అవకాశం ఉండదని అన్నారు. టిడిపి-జనసేన ప్రభుత్వం రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చెప్పారు. ఉద్యమ కన్వీనింగ్ కమిటీ న్యాయవాదులు ఎస్.బ్రహ్మానందరెడ్డి, రాజారావు, నీలం రామ్మోహన్, చిగురుపాటి రవీంద్ర, కాళిదాసు, చంద్రా ఆంజనేయులు, అనిల్, సీతారామాంజనేయులు, ఐలు నాయకులు సిహెచ్‌ఎన్‌ఎల్ మూర్తి మాట్లాడుతూ కొత్త చట్టం వల్ల వ్యవస్థ అంతా అధికారులు, రాజకీయ నాయకులు చేతుల్లోకి వెళ్లిపోయి ప్రజల ఆస్తులు కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్.శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు కె.హనుమంత్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఆర్కే నాయుడు, న్యాయవాదుల సంఘం నాయకులు సైదారావు, రామకోటేశ్వరరావు, బి.శ్రీనివాసులు, నాగరాజు, రమణారెడ్డి, రామ్మోహన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

మద్దతు మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

'కాపులు వైసిపితోనే'

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండలంలో కాపులకు వైసిపి పెద్దపీట వేసిందని, ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు ఆధ్వర్యంలో పనిచేసేందుకు కాపులు సిద్ధంగా ఉన్నారని అచ్చంపేట సర్పంచ్ కంబాల వీరబాబు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాలుగేళ్లగా పార్టీలో ఉన్నత పదవులు అనుభవించి నేడు పార్టీపై, ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న లేళ్ల వెంకట్రావు వైసిపి ద్రోహి అన్నారు. వివిధ పదవుల్లో కాపులకు ఎమ్మెల్యే శంకర్రావు ప్రాధాన్యమిచ్చారని, పదవుల అనుభవించి బయటికి పోయినవారికి స్వలాభం తప్ప కాపుల అభ్యున్నతి పట్టడం లేదని విమర్శించారు. సమావేశంలో సొసైటీ అధ్యక్షులు ఆర్.రంగయ్య, చిన్న మందయ్యా, ఎ.నారాయణ, పి.వెంకటేశ్వర్లు, యార్డు డైరెక్టర్ ఎ.కోటేశ్వరరావు, ఆర్.గోపి, టి.పాపారావు, వీరాంజనేయులు, కె.శివకృష్ణ, ఎస్.సదాశివరావు, సిహెచ్.చంద్రయ్య, బి.కృష్ణా నాయక్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు అధికారిగా శంకర్రావు

ప్రజాశక్తి - రెంటచింతల

రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలు అధికారిగా ఎంపిడిఒ పి.శంకర్రావ నిమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శుక్రవారం జారీ చేశారు.

పైపులైను పనుల పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో రూ.40 లక్షలతో చేపట్టిన వాటర్ పైపు లైను పనులను మున్సిపల్ కమిషనర్ డి.వెంకటదాసు శుక్రవారం పరిశీలించారు. రింగ్ రోడ్డు నుండి శ్రీశైలం రహదారి మీదగా అర్బన్ హెల్త్ సెంటర్ వైపుకు నూతనంగా నిర్మిస్తున్న పైపు లైను పనులు పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. ఈ పైపు లైను పూర్తి అయితే శ్రీశైలం రహదారిలో, రహదారికి అనుసంధానంగా ఉన్న ఆయా బజార్లు, రైలుకట్ట, ఎర్రగడ్డ తదితర ప్రాంతాలకు మున్సిపల్ పంప్ హౌస్ నుండి నీటి సరఫరా మెరుగుపడి ఆయా ప్రాంతాల ప్రజలకు నీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. కమీషనర్ వెంట డిఇ మధుసూదనరావు, ఎఇ ఆడపా ఆదిత్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఒన్‌టౌన్ ఎస్ఐ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పోలీసు శాఖ ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా ఒన్‌టౌన్ ఎస్ఐగా సిహెచ్ మణికృష్ణ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆర్‌టిఐ కమిషనర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీఐ కమీషనర్ గా నియమితులైన మాజీ స్పోర్ట్స్ ఇండియన్ టీం కెప్టెన్ మరియు జి జి ఎస్ – చైర్మన్, మైటీ గ్రూప్ సి ఈ ఓ చావలి సునీల్ కుమార్ శుక్రవారం చేబ్రోలులో పేద విద్యార్థులతో ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులు మరియు ది ఎలైట్ గ్రూప్ ఉద్యోగుల సంఘ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అత్యంత సామాన్య కుటంబము లో జన్మించిన సునీల్ కుమార్, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించడంతోపాటు, స్పోర్ట్స్ ఇండియన్ టీం కెప్టెన్ గా ప్రాతినిధ్యం వహించారు. చేబ్రోలులో గ్రామంలోని పేద విద్యార్థులకు పలుమార్లు నోట్ పుస్తకాలు, క్రికెట్ మరియు ఇతర క్రీడా సామాగ్రిని అందించారన్నారు కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పులి ప్రభుదాసు, కారుమూరి రాజేంద్ర ప్రసాద్, మండల కోఆర్డినేటర్ గుంటూరు ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ

ప్రజాశక్తి - మంగళగిరి

ఎన్నికల సమీపిస్తున్న వేళ పోలీసులు అప్రమత్తమయ్యారు.మంగళగిరి పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను నార్త్ డిఎస్పి రవికాంత్, సీఐ ఎం శ్రీనివాసరావు, ఎస్సైలు శుక్రవారం పరిశీలించారు. వీటి జే ఎం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీగంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం దేవస్థానంలో ఆవిష్కరించారు. 29వ తేదీ నుండి మార్చి 12వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి, పాలక మండలి చైర్మన్ నేరెళ్ల రాధిక, ఆలయ ఈవో జేవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీని సాగనంపాలి

ప్రజాశక్తి - మంగళగిరి

బిజెపి ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తూ, దుర్మార్గమైన రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని రైతులు ధర్నాలు చేస్తుంటే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ, శుభ కరణ్ సింగ్ అనే యువరైతుని, కాల్చి చంపిన బిజెపి ప్రభుత్వాన్ని దేశం నుంచి తరిమికొట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య పిలుపునిచ్చారు. ముందుగా పాత బస్టాండ్ కూడాలిలో బిజెపి ప్రభుత్వం చేసిన దమనకాండలో అత్యగావించబడ్డ యువరైతు శుభ కరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళగిరి నగరంలోని వేములపల్లి శ్రీకష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయం దగ్గర నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి పాత బస్టాండ్ కూడలిలో శుక్రవారం నిరసన తెలియజేశారు. రైతుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని వారిపై దాడులు అణిచివేత చర్యలను వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వై వెంకటేశ్వరరావు, చిన్ని తిరుపతయ్య, ఏ ప్రభాకర్, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జే సాంబశివరావు, ఎస్ కే మదీనా, గండికోట దుర్గారావు, బి శ్రీనివాసరావు, పొదిలి మరియదాసు, అమరేశ్వర రావు, పాల్గొన్నారు.

చేనేతకు ద్రోహం చేస్తున్న జగన్

ప్రజాశక్తి మంగళగిరి

రాష్ట్రంలో అధికారానికి వచ్చినప్పటినుండి చేనేత రంగాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దెబ్బతీస్తున్నారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్ట శివ దుర్గారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా పవర్‌లూమ్ యజమానులకు కరెంట్ రాయితీలు ప్రకటించి, యూనిట్‌కు 94 పైసలు చొప్పున ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూపాయి నుండి 6 పైసలకు తగ్గించిందన్నారు. ఈ తగ్గింపు వల్ల పవర్ లూమ్ వస్త్రాలు మార్కెట్లోకి తక్కువ ధరలకు వస్తాయని, దీంతో చేనేత రంగం పూర్తిగా దెబ్బ తినే ప్రమాదం ఉందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారానికి వచ్చినప్పుడు నుండి చేనేత రంగానికి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా చేనేతను ధ్వంసం చేశారని విమర్శించారు. మరో పక్క చిత్తూరు జిల్లా నగిరి పట్టణంలో కోట్లాది రూపాయల పవర్ లూమ్ వస్త్రాలు కొనుగోలు చేసి చేనేతకు తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఇస్తున్న నేతన్న నేస్తం షడ్డు కార్మికులకు అమలు జరపడం లేదని తెలిపారు. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన పావలా వడ్డీ, త్రిఫ్టు పండు, యారన్ సబ్సిడీ, రిబేటు క్రింద ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయి రూ.83 కోట్లు ఇవ్వకుండా చేనేత సహకార సంఘాలు దివాలా తీయడానికి కారణమన్నారు. జగన్మోహన్ రెడ్డి చేనేత ఎగ్జిబిషన్లో కొంతమంది పవర్ రూమ్ వస్త్రాలు అమ్ముతున్న పట్టించుకోకపోవడంతో చేనేత మార్కెట్ కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు. దీంతో చేనేత కార్మికులు పనులు లేక ఆత్మహత్యలు ఆకలి చావులకు బలువుతారని అన్నారు. నూతనంగా చేనేత పెన్షన్ల అర్హులు పెన్షన్లకు దరఖాస్తు చేసుకుంటే జిఎస్టి బిల్లు కావాలని మాస్టర్ వీవర్స్ వద్ద నేత నేస్తున్న కార్మికులు యజమాని ఇస్తున్న వేతనం రెండు సంవత్సరాలు బ్యాంకు ద్వారా పొందినట్లు పత్రం కావాలని షరతులు పెట్టి పెన్షన్లు రాకుండా చేయటం, ఈ విధంగా చేనేత రంగాన్ని పూర్తిగా లేకుండా చేసి పవర్ లూమ్ యజమానులకు దాసోహం అంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించి తగిన గుణ పాఠం చేనేత కార్మికులు చెబుతారని వారు హెచ్చరించారు.

మాకూ పింఛను ఇప్పించండి

ఎమ్మెల్యే సుచరితకు మహిళా కార్మికుల వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలో భూమిలేని పేదలకు ఇచ్చే అమరావతి సామాజిక ఫించను తమకు ఇప్పించాలని కోరుతూ హైకోర్టులో పనిచేసే మహిళా కార్మికులు ఎమ్మెల్యే మేకతోటి సుచరితకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తాము హైకోర్టులో గార్డెనింగ్, హౌస్ కీపింగ్ విధులు నిర్వర్తిస్తున్నామని, వచ్చే జీతంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు .కొంతకాలం పాటు అమరావతి ఫించన్ రూ 2,500లు ఇచ్చి మీరు ఉద్యోగులంటూ నిలిపివేశారని వివరించారు. ప్రభుత్వం, సి ఆర్ డి ఎ అధికారులతో మాట్లాడి ఫించన్ ఇప్పించాలని కోరారు. ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్లో ఉన్న కార్మికులకు అమరావతి ఫించన్ రాదని, మిగిలిన వారికి

ఫించన్ ఇచ్చేలా సి ఆర్ డి ఎ అధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే చెప్పారు. మండలంలో సుమారు 100 మంది వాలంటీర్ లకు అమరావతి ఫించన్ ఇవ్వటం లేదని, తమకు కూడా ఫించన్ ఇప్పించాలని కోరుతూ వాలంటీర్‌లు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు.

టిడిపి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సారధ్యంలో పొన్నూరు పట్టణం చింతలపూడి గ్రామంలోని డివిసి కళ్యాణ మండపంలో శుక్రవారం ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నేతలు, కార్యకర్తలతో భారీఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడారు. పెమ్మసాని టీడీపీ కి ఎప్పటినుంచో పెమ్మసాని సేవ ట్రస్ట్ పేరుతో సేవలు అందిస్తూనే ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ తరపున ఎంపీ అభ్యర్థిగా తొలిఅడుగు వేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ కు విజయం చేకూర్చడానికి ప్రతిఒక్కరు తమ శక్తియుక్తుల పోరాటం చేయాలని కోరారు. పెమ్మసాని సేవ ట్రస్ట్ పేరుతో పల్నాడు జిల్లాలో రైతులకోసం ఎన్నో బోర్లు వేసి ప్రజల కోసం పనిచేశారన్నారు. నేడు గుంటూరు జిల్లా

చింతలపూడి కార్యక్రమంలో మాట్లాడుతున్న పెమ్మసాని

వాసులకు సేవలు చేయడం కోసం రాజకీయాలలోకి వచ్చానని తెలిపారు. డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతు గుంటూరు ఎంపీగా తనకు మంచి సహకారం అందించడంలో ప్రాధాన్యతను ఇవ్వడంలో పొన్నూరు నియోజకవర్గం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -మేడికొండూరు : మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి జి నాగరాజు కుమార్ తెలిపారు. 33 కె. వి లైన్ మెయింటనెన్స్ మరియి చెట్లు తొలగించటానికి లైన్ క్లియర్ తీసుకుంటున్నామని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ప్రజలు సహకరించ సహకరించాలని కోరారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

మార్చి మూడో తేదీ నుండి ఆరో తేదీ వరకు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంగళగిరి తాడేపల్లి నగర పాల సంస్థ కమిషనర్ వి నిర్మల కుమార్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. 0–5 సంవత్సరాల వయసు గల పిల్లలందరికి పోలియో వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని చెప్పారు. నగరపాలక సంస్థ పరిధిలో వ్యాక్సిన్ కేంద్రాల ఏర్పాట్ల పై సిబ్బందికి సూచనలు చేశారు. సమావేశంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె వి ఎస సాయి ప్రసాద్, నగరపాలక సంస్థ పరిధిలోని మెడికల్ ఆఫీసర్స్, అంగన్వాడీ సూపర్వైజర్, అధికారులు పాల్గొన్నారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ రూరల్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం రాత్రి కార్పొరేషన్ లో విలీనమైన రూరల్ గ్రామాల మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ రూరల్ కమిటీ 9 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా బి ఆనంద్, కె రామయ్య ఎన్నికయ్యారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : పొన్నూరు పట్టణం లోని భవిత కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ జి ప్రియదర్శిని చిన్నారులకు వైద్యం చేశారు. కార్యక్రమానికి భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు బి విజయ కుమారి పాల్గొన్నారు.

బ్రేక్‌ఫాస్ట్ విత్ ఎమ్మెల్యే

ప్రజాశక్తి–తెనాలిరూరల్

స్థానిక బుర్రిపాలెం ఎఎస్ఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో బ్రేక్ ఫాస్ట్ విత్ ఎమ్మెల్యే కొనసాగింది. శుక్రువారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నేతత్వంలో జరిగిన కార్యక్రమంలో తెనాలి పట్టణ 03, 04, 06, 15, 37, 38, 40 వార్డు ముఖ్య నాయకులు పాల్గున్నారు. రానున్న ఎన్నికల దష్ట్యా పార్టీ కార్యకర్తలతో చర్చలు జరిపారు. కౌన్సిలర్లు కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్స్, గహ సారథులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, మహిళా నాయకులు పాల్గని ఎన్నికల పోరుకు సిద్ధం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, పేరం సంజీవరెడ్డి, ఆవుల కోటయ్య, అక్కిదాసు కిరణ్ కుమార్, సునీల్ పాల్గున్నారు.

మంగళగిరిలో లోకేష్‌ను గెలిపించండి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వం విజయం సాధిస్తుందని, తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. శుక్రవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోని అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో కనపడని ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మంగళగిరి గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రను దోచుకొని, మంగళగిరి ని కూడా దోచుకోవడానికి వచ్చిన గజదొంగ విజయసాయిరెడ్డె అని అన్నారు. ఎన్నికలు రాగానే యువతకు ఉద్యోగాలు ఇస్తామంటూ బీరాలు పలుకుతున్న విజయసాయిరెడ్డి ఇన్ని రోజులు మంగళగిరిలో నిరుద్యోగులు కనపడలేదా అన్నారు రానున్న ఎన్నికల్లో టి డి పి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి లో బారి గెలుపు ఖాయం అన్నారు.

అరవిందా స్కూల్లో రేపు మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి మంగళగిరి

గోపాలం భ్రమరాంబ రామస్వామి ఫౌండేషన్ మరియు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాలం శివన్నారాయణ నిర్వహణలో అరవింద మోడల్ స్కూల్లో మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లుగా గద్దె అచ్యుతరావు శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి నుండి సాయంత్రం ఐదు గంటల వరకు క్యాంప్ నిర్వహిస్తామని శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం బిపి, షుగర్ చూపించుకొని ఆ రిపోర్టులు తీసుకొని ఆదివారం మెడికల్ క్యాంపుకు రావాలని కోరారు.

దుగ్గిరాలలో కొనసాగుతున్న అన్న క్యాంటీన్

ప్రజాశక్తి - దుగ్గిరాల

పేదల ఆకలి తీర్చటమే నారా లోకేష్ లక్ష్యమని పలువురు కొనియాడారు. స్థానిక రైలు పేటలోని బోసు బొమ్మ సెంటర్ వద్ద నెల రోజుల క్రితం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు దాదాపు 250 మంది పేదలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. నెల రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం స్వీట్స్‌తో పాటు 270 మంది కి ప్రత్యేక భోజనాలు అందించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం చెందిన ఎన్ఆర్ఐ ఉయ్యూరు శ్రీనివాస్ సహకారంతో ఈ క్యాంటీన్ ను కొనసాగిస్తున్నారు.

వాహనదారులు పడిపోతున్నా పట్టించుకోరా!

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి కారొ్పరేషన్ కార్యాలయం ఎదుట భాగవతుల వారి వీధి ప్రారంభంలో చప్టా వేసి వదిలేశారు. కంకర వేసి సిమెంట్ కాంక్రీట్‌తో ర్యాంపు వేయాల్సి ఉన్నప్పటికీ పనులు జరగకుండా వదిలేశారు. దీని వలన నిత్యం ఇటుక రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోంది. పలు సందర్భాల్లో వాహనదారులు రాకపోకలు సాగించే సమయంలో క్రింద పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు వచ్చిపోయే సమయాల్లో తమ కళ్ళల్లో దుమ్ము పడుతోందని స్థానికంగా ఉండే దుకాణదారులు వాపోతున్నారు. కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్‌విఆర్‌లో వికసిత్ భారత్ సెమినార్

మాట్లాడుతున్న డాక్టర్ రవి

ప్రజాశక్తి-గుంటూరు

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాబి వృద్ధిలో పురోగతి సాధించినప్పుడే ఉద్యోగావకాశాలు సులభతరం అవుతాయని ఎపిఎస్ఎస్‌డిసి టెక్నికల్ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ రవి.గుజ్జుల పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలోని ఐఐసి సెల్ ఆధ్వర్యంలో అమ్రిత్ కాల్ విమర్శ్ వికసిత్ భారత్-2047లో భాగంగా దిఫ్యూచర్ ఈస్ నౌ: పేపింగ్ ఎ డెవలప్డ్ ఇండియా త్రు ఐటి-ఎనేబుల్డ్ స్కిల్ డెవలప్‌మెంట్ అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలకు ధీటుగా బారత దేశాన్ని ఉంచే లక్ష్యంతో రూపొందించిన వికసిత్ భారత్ -2047 విజన్ సాధనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచేందుకు అందిస్తున్న తోడ్పాటును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ ప్రసంగించారు

చలపతి ఫార్మసీలో సిఎల్‌పిటి మహోత్సవ్ ప్రారంభం

క్రీడల్ని ప్రారంభిస్తున్న సూర్యచంద్రరావు, జాన్సన్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో రెండ్రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి సిఎల్‌పిటి మెలనోత్సవ్ 3.0 శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్య రెగ్యుటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ సెక్రెటరీ డి.సూర్యచంద్రరావు, ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ పి.జాన్సన్ హాజరయ్యారు. చలపతి విద్యాసంస్థల సెక్రెటరీ వై.సుజిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూర్యచంద్రరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఆటలు, వ్యాయామం అనేది ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందని, వీటికి కొంత సమయం కేటాయించుకోవాలన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఆచరిస్తే ఏకాగ్రత పెరిగి మానసిక ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గించుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించుకోవచ్చన్నారు. డాక్టర్ జాన్సన్ మాట్లాడుతూ క్రీడల ద్వారా జ్ఞాపకశక్తి, చురుకుదనం, ఫిజికల్ ఫిట్‌నెస్ పెరుగుతాయని చెప్పారు. విద్యార్థులకు ఆటలపై శ్రద్ధ పెరిగేలా ఉత్సాహపరచాలన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల మధ్య స్నేహబంధం ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ రెండ్రోజుల ఈ మహోత్సవ్‌లో వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్, క్యారమ్స్, చెస్, రన్నింగ్, వంటి 13 రకాల అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

చిప్స్‌లో ఓమేగా హెల్త్‌కేర్ ప్రాంగణ ఎంపికలు

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హను మయ్య ఫార్మసీ కాలేజిలో ఓమేగా హెల్త్‌కేర్, చెన్నై వారు బి.ఫార్మసీ, ఫార్మా-డి విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. వివిధ ఫార్మసీ కాలేజి నుండి మొత్తం 235 మంది హాజరు కాగా, వారిలో 145 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిలో 80 మంది చిప్స్ కాలేజి విద్యార్థులు ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలిపారు. ఆయా విద్యార్థులకు ప్రిన్సిపాల్‌తోపాటు, కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ డాక్టర్ సి.ఎన్.శ్రీనివాస్, ట్రెజరర్ రాయపాటి గోపాలకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.

కెఎల్‌యులో ప్రారంభమైన సురభి వేడుకలు

జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభిస్తున్న నవీన్ కుమార్

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ప్రతీ ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సురభి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పతంగ్ తెలుగు చలన చిత్రం బృంద సభ్యులు వేడుకలను ప్రారంభించి విద్యార్థులను అలరించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ తాను కెఎల్ వర్శిటీలో చదివిన గౌరవ విద్యార్థిని అన్నారు. అనంతరం విద్యార్దుల కేరింతల మధ్య, డిజె ఆట పాటలతో విద్యార్దులు ఎంతో ఉత్సాహంగా సురభి లో పాల్గొన్నారు. విద్యార్థుల్లో సజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వడ్డేశ్వరం లోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లో శుక్ర, శని వారాలు జరగుతున్న జాతీయ స్థాయి సురబి వేడుకలకు దేశ వ్యాప్తంగా ఆయా యూనివర్శిటీలు, కళాశాలలకు చెందిని విద్యార్థినీ, విద్యార్దులు తమ పేరులను నమోదు చేసుకుని ఈ వేడుకలకు హాజరవుతున్నట్లు వర్శిటీ విసి డాక్టర్ జి.పార్ధసారదివర్మ తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా సురబి వేడుకలు కొలువుదీరాయని అన్నారు. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాలకు చెందిన పలు రకాల కళాశాలల విద్యార్దులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని అన్నారు. తెలుగు చలన చిత్ర దర్శకుడు కళ్యాణ్ కడ్డలతో పాటు, పతంగ్ తెలుగు చలన చిత్రం హీరో ప్రణవ్ కౌషిక్, హీరో వంశీ పూజిత్, హీరోయిన్ ప్రీతి పగడాల పాల్గొని విద్యార్దులను అలరించారు. చిత్ర దర్శకుడు ప్రణీత్ ప్రత్తిపాటి మాట్లాడుతూ పతంగ్ చిత్రం తెలుగు ప్రేక్షకులను ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సురబి ఛైర్ పర్సన్ డాక్టర్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.హనుమంతరావు, కన్వీనర్ సాయి విజయ్, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జీవుల మనుగడకు జీవశాస్త్ర పరిశోధనలు విస్తృతం కావాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

జీవుల మనుగడకు జీవశాస్త్రంపై మరింత లోతైన అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని వృక్ష,సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో లినావల్ ప్రాసెసస్ అండ్ అప్లికేషన్స్ ఇన్ బయాలజీ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోని పరిస్థితులను బట్టి లైఫ్ సైన్స్ విద్యార్థులు, పరిశోధకులు వారి ఆలోచనల్లోని సృజనాత్మకతను పెట్టుబడి పెట్టేలా మానసికంగా సన్నద్ధమవ్వాలని సూచించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న కఠిన పరిస్థితుల్లో జీవ శాస్త్ర విప్లవ విధానాలు సమాజ పురోబి వృద్ధికి ప్రధాన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సైన్స్ విద్యార్థులు సైన్స్ తో పాటు మానవతా విలువలు, మతసామరస్యం కలిగి హేతు బద్ధమైన ఆలోచన విధానాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక ప్రపంచాన్ని ఏకీకృతం చేస్తున్న సమయంలో విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం అలవర్చుకో వాలన్నారు. అలాగే శాస్త్రీయ దృక్పథాన్ని మనసా వాచా ఆచరించాలని పేర్కొన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే.గంగాధర్ మాట్లాడుతూ కోవిడ్ 19 తరువాత ప్రపంచ శాస్త్ర సాంకేతిక సమాజం ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని అయినప్పటికీ జీవశాస్త్రంలో అధునాతన విధానాలతో అను సంధానమై వాటిని అధిగమించటం జరి గిందన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాల యానికి చెందిన ఆచార్య రాజగోపాల్, ఆచార్య వై. శ్రీనివాసులు, డాక్టర్ ఎస్. సిద్ధార్థ్ వివిధ అధునాతన అంశాలు ఫోటో సింథసిస్, ఎపోమిక్సిస్, మాలిక్యులర్, ఫైల్లో జెనిటిక్స్ వంటి అంశాలపై పరిశోధన సారాంశాన్ని తెలియజేశారు. యోగివేమన విశ్వవిద్యాలయం కి చెందిన డాక్టర్ టి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జీవ వ్యర్థాల నుంచి జీవఇంధనం తయారీ వాటి నిర్వహణ పద్ధతులపై కీలకోపన్యాసం చేశారు. డాక్టర్ రాహుల్ కుమార్ ప్లాంట్ ఫంక్షనల్ జీనోమిక్స్ అనే అంశం గురించి, డాక్టర్ మహదేవ్ డయాబెటిస్ అంశంపై ఉపన్యసించారు. ఈ సదస్సుకు 450 మంది విద్యార్థులు, పరిశోధకులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, తమిళ నాడు, రాష్ట్రాల నుంచి శాస్త్రవేత్తలు హాజరయ్యారని సదస్సు డైరెక్టర్ విభాగాధిపతి ఆచార్య కే మల్లికార్జున తెలియజేశారు. కార్యక్రమంలో ఆచార్య వి. ఉమా మహేశ్వరరావు, ఆచార్య ఎస్ఎం ఖాసిం, డాక్టర్ అమతవల్లి, డాక్టర్ జై మాధవి, డాక్టర్ పి రాజు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పుస్తకాలను ఆవిష్కరించారు.

మంగళగిరి ఎయిమ్స్ రేపు జాతికి అంకితం

మాట్లాడుతున్న ఎయిమ్స్ డైరెక్టర్ మధు బానందకర్

ప్రజాశక్తి మంగళగిరి

25వ తేదీన మంగళగిరి ఎయిమ్స్ ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయునున్నారని మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మధుబనందకర్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం మంగళగిరి ఎయిమ్స్ లోని ఆడిటోరియంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ మాండవ్య, బొగ్గు గనుల శాఖ మంత్రి ఎస్ హెచ్ ప్రహల్లాద్ జోషి, కేంద్ర ఆరోగ్య రాష్ట్ర కుటుంబ సంక్షేమం మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవర్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పాల్గొంటారని తెలిపారు. కేంద్ర మంత్రివర్గం ఆమోదం పొందిన తర్వాత రూ.1618 కోట్లతో మంగళగిరి ఎయిమ్స్ ప్రాజెక్టుకు 2015 డిసెంబర్ 19 తేదీన శంకుస్థాపన జరిగిందని అన్నారు. ఔట్ పేషెంట్ డిపార్ట్మెంట్ 2019 మార్చి 12వ తేదీ నుండి ప్రారంభించామని, ప్రస్తుతం ఓ పి డి లో రోగుల సగటు 2500 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 15 లక్షల మంది అవుట్ పేషెంట్స్ కన్సల్టేషన్లను అందించి ఒక మైలురాయిని చేరుకున్నామని తెలిపారు. ఇన్ పేషెంట్ సేవలో జులై 2020 నుండి ప్రారంభమయ్యా అని తెలిపారు. 20,000 మందికి పైగా ఇన్ పేషెంట్ అడ్మిషన్లు జరిగాయని, 12,000 మందికి అత్యవసర సేవలు రోగులకు అందాయని తెలిపారు. న్యూరో సర్జరీ, పీడియాట్రిక్ సర్జరీ, యూరా లజీతో సహా వివిధ శాస్త్ర చికిత్స విభాగాల్లో 7200 మందికి పైగా పెద్ద, చిన్న శాస్త్ర చికిత్సలు జరిగాయని చెప్పారు. డయాలసిస్ సౌకర్యం ఉందని తెలిపారు. ఎంబిబిఎస్ కోర్సు 2018 ఆగస్టులో ప్రారంభించి ప్రస్తుతం 600 మంది విద్యార్థులు శిక్షణ పొందారని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు 2022 జులైలో ప్రారంభించబడ్డాయని చెప్పారు. అదేవిధంగా ఎయిమ్స్‌కు తాగునీటి సమస్య ఉందని విలేకరుల ప్రశ్నించగా రానున్న మూడు నెలల్లో ఈ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని తెలిపారు.

మార్గదర్శకాలకు అనుగుణంగా క్లైయిమ్‌ల పరిష్కారం

మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శ కాలను పాటిస్తూ జిల్లాలో ఓటరు క్లైయిమ్ లను సక్రమంగా పరిష్క రించేం దుకు చర్యలు తీసుకుంటు న్నా మని జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాకు తెలియజేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్‌కుమార్ మీనా ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లు, ఓటరు దరఖాస్తుల పరిష్కారం, భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్ఓ పెద్ది రోజాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫారం -6 , 7, 8లకు సంబంధించి ఓటరు జాబితా తుది ప్రచురణ నాటికి పెండింగ్‌లో వున్న 22,206 దరఖాస్తులు, ప్రచురణ అనంతరం అందిన 47,247 దరఖాస్తులతో కలిపి మొత్తం 69,453 పరిష్కరించాల్సి వుందని, వీటిలో పరిష్కరించాల్సిన దరఖాస్తులు నేటి వరకు 23,965 వున్నాయని, వీటిని క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి ఈఆర్ఓలు పరిష్కరించేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్, పోలీస్ శాఖల సమన్వయంతో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ డబ్బు, మద్యం , మత్తుపదార్దాల రవాణా అరికట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

బిహెచ్ కాలేజీ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంప్‌లో భాగంగా శుక్రవారం గుంటూరు రూరల్ పరిధిలోని వెంగళాయపాలెం గ్రామాన్ని దత్తత తీసుకొని, ప్రత్యేక శిబిరం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, స్త్రీ విద్య ప్రాధా న్యతపై అవగాహన కల్పించారు. పంచాయతీ ఉప సర్పంచ్ మాధవి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ బి.వి. విజయభాస్కర్, కార్యదర్శి చేగుశ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కౌశల్యదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాధామాధవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఫిజిక్స్ విభాగంలో 6,7 తేదీలలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు :ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగంలో మార్చి 6,7 తేదీలలో మెటీరియల్ సైన్స్ అండ్ క్యారెక్టరైజేషన్ టెక్నిక్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. రామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు సదస్సు బ్రోచర్‌ను ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజిక్స్ విభాగం నిర్వహిస్తున్న సదస్సు విజయవంతం కావాలని అన్నారు. కార్యక్రమంలో సదస్సు కో డైరెక్టర్ ఆచార్య సంధ్య కోలే , కోశాధికారి ఆచార్య జి .నాగరాజు, సభ్యులు ఆచార్య ఆర్ .వి. ఎస్ .ఎస్. ఎన్. రవి కుమార్, ఆచార్య వి. రవికుమార్, ఆచార్య సిహెచ్ లింగరాజు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న విసి తదితరులు